శాంతియుతంగా బక్రీద్ జరుపుకోవాలి : ఏసీపీ

అల్లాపూర్, మే 26 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగను శాంతియుతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి ముస్లింలను కోరారు. అల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ముస్లిం, హిందూ సోదరులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాశాంతి విఘాతం కలగకుండా బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ సీఐ వెంకట్‌రెడ్డి, స్థానిక ముస్లిం, హిందూ ప్రతినిధులు షరీఫ్, ముకర్రం, లింగాల ఐలయ్య పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఏసీపీకి అభినందనలు



ఏసీపీ రవికిరణ్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్న శేరి సతీష్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, మే 26 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి లా అండ్ ఆర్డర్ ఏసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవికిరణ్ రెడ్డిని సోమవారం కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, అరవింద్‌రెడ్డి, ఫణీంద్ర, మేకల మైకేల్, రేష్మ, దేవ సహాయం, రవి, శేషగిరి నాయుడు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, ప్రసాద్, కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్ట సుందరీకరణ పనుల పరిశీలన



హస్మత్‌పేట్ చెరువుకట్ట సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయిన పల్లి, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రజాశ్రేయస్సే తనకు ముఖ్యమని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. హస్మత్‌పేట చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువు సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రాబోయే వర్షాకాలంలో నాలా కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఇంటికి పెద్దన్నలా అండగా ఉంటానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, డివిజన్ నాయకులు కర్రె జంగయ్య, హరినాథ్, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

ఓపెన్‌నాలా డీసిల్టింగ్ పనుల పరిశీలన



డీసిల్టింగ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, మే 26(ఆంధ్ర జ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్‌నగర్ నుంచి గురుగోవింద్ సింగ్ కాలనీ వరకు ఉన్న ఓపెన్‌నాలా పూడికతీత(డీసిల్టింగ్) పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్‌నాలా పూడికతీత పనులు సకాలంలో పూర్తిచేసి వరదనీటితో కాలనీలు ముంపుకు గురికాకుండా చూడాలని అధికారులకు సూచించారు. రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులు, మాన్‌సూన్, ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ముజీబ్, రాజుగౌడ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.


దోమల నియంత్రణకు చర్యలు



ఫాగింగ్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 26 (ఆంధ్రజ్యోతి) : దోమల నియంత్రణకు జీహెచ్‌ఎంసీ తరపున చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఫాగింగ్ స్పెషల్ డ్రైవ్‌ను తొమ్మిదోఫేజ్‌లో కార్పొరేటర్ ప్రారంభించారు. దోమలు వృద్ధి చెందకుండా లార్వా దశలోనే నియంత్రించేందుకు ఫాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. అన్ని కాలనీల్లో వారం వారం ఫాగింగ్ చేయాలని ఎంటమాలజీ ఏఈ సోనీకి సూచించారు. ప్రజలు దోమలబారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి శిథిలాలు పడి వ్యక్తి కాలుకు గాయం



గాయపడ్డ రవిశంకర్

ఫతేనగర్, మే 26(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఆనుకుని శిథిలావస్థలో ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై నుంచి వస్తున్న ఇద్దరు వ్యక్తులపై శిథిలాలు కూలాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తి కుడికాలు పాదం నుజ్జు నుజ్జు కాగా మరో వ్యకి భుజానికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సనత్‌నగర్ పోలీసులకు సమాచారం అందించి, 108లో బాధితుడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి బీహార్ నుంచి వచ్చి ఫతేనగర్‌లో నివాసముంటున్న రవిశంకర్(33)గా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం రవిశంకర్‌కు గాంధీ ఆస్పత్రితో చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని బాలానగర్ ఏసీపీ పింగళి నరేశ్‌రెడ్డి, సనత్‌నగర్ సీఐ శ్రీనివాస్, ఫతేనగర్ డివిజన్ ఏఈ రాధాకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ తదితరులు సందర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ ఆరోపించారు.

శివకుమార్‌కు యంగ్‌లీడర్ అవార్డు



అవార్డు అందుకుంటున్న శివకుమార్


హైదర్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లికి చెందిన రామోజు శివకుమార్ విశ్వకర్మ యంగ్‌లీడర్ అవార్డు అందుకున్నారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో శివకుమార్‌కు ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఏసీపీ క్రైమ్ కుమ్మరపల్లి కిరణ్ కుమార్ గారు సంస్థ తెలంగాణ అధ్యక్షుడు ఆకారపు శ్రీనివాస్, తెలంగాణ తల్లి రూపశిల్పి బీవీఆర్‌చారి తదితరులు శివకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అవార్డు అందజేసిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్‌వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల్లో టీసీ
అడిగితే లొల్లి..!

- అంగీకార పత్రం చూపించి ఎదురు ప్రశ్నలు
- పిల్లల తల్లిదండ్రులపై నిర్వాహకుల కస్సు బుస్సు

> శ్రీలేఖ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన భర్త వెంకటేశ్వరరావుతో కలిసి సర్దార్‌పటేల్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. తనకు వర్క్‌ఫ్రం హోమ్ కావడంతో గత రెండేళ్లుగా తన కుమార్తెను ఇంటికి సమీపంలో స్టేట్ సిలబస్ ఉన్న స్కూల్లో జాయిన్ చేశారు. ఇప్పుడు వారానికి మూడురోజులు ఆఫీస్‌కు రావాల్సి ఉంటుందని సమాచారం ఇచ్చారు. టీసీ ఇస్తే ట్రాన్స్‌పోర్ట్ ఉన్న స్కూల్లో జాయిన్ చేస్తామని చెబుతున్నా ఇప్పుడు అడిగితే ఎలా? అని స్కూల్ నిర్వాహకులు ఎదురు ప్రశ్నిస్తున్నారు.

> అభిరామ్, ఆరాధ్య ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. కేపీహెచ్‌బీలో నివాసం ఉంటూ సమీపంలోని ఓ కార్పొరేట్ స్కూల్లో కూతుర్ని జాయిన్ చేశారు. ఇప్పుడు నాలుగో తరగతి చదవాల్సి ఉంది. ఈ సారి వారు సీబీఎస్‌సీ సిలబస్ స్కూల్లో జాయిన్ చేద్దామంటే టీసీ ఇచ్చేందుకు సదరు పాఠశాల నిర్వాహకులు సుముఖంగా లేరు. దీంతో కుటుంబం ఏం చేయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతుంది.



కేపీహెచ్‌బీకాలనీ, మే 26 (ఆంధ్రజ్యోతి): పైన పేర్కొన్న రెండు కుటుంబాలే కాదు.. ఎలా వందలాది కుటుంబాలు పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆందోళన చెందుతున్నారు.

అన్ని చోట్లా ఇదే పరిస్థితి

గతంలో తెలిసో తెలియకనో ప్రాథమిక దశలో చిన్నారులను ఇంటికి లేదా ఆఫీస్‌కు సమీపంలో జాయిన్ చేసిన వారు ఎందరో. కానీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, సహోద్యోగుల సూచనలతో స్టేట్ సిలబస్ నుంచి సెంట్రల్ సిలబస్‌కు మార్చేందుకు మొగ్గుచూపుతున్నారు. ఎగువ మధ్యతరగతి వారు అలా ఆలోచిస్తుంటే దిగువ మధ్య తరగతి వారు మాత్రం ఎక్కడ కాస్త ఫీజు తక్కువగా ఉంటే అక్కడ జాయిన్ చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. మధ్యతరగతి వారు మాత్రం ఉన్న దాంట్లో కాస్త పర్వాలేదు అనే దానికి ఓటేస్తున్నారు. ఎవరి స్తోమతకు తగ్గ విధంగా వారు పాఠశాలలను మార్చుకునేందుకు వేట ప్రారంభించారు. ఇదే సమయంలో ఆయా స్కూల్స్ నిర్వాహకుల నుంచి టీసీ ఇచ్చేందుకు పెడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. స్కూల్ మారేందుకు మీరు ఎందుకు ఆలోచిస్తున్నారు అనే కోణంలో అడగకుండా కస్సుబుస్సు లాడటంతో చిన్నారుల తల్లిదండ్రులకు కాస్త చికాకు పుట్టిస్తుందని చెప్పవచ్చు. చాలా వరకు జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే మీరు ఇదే స్కూల్లో 2025-26కు కంటిన్యూ చేస్తారా లేదా అని పిల్లల తల్లిదండ్రుల నుంచి ఓ అంగీకార పత్రాలు తీసుకున్నారు. దీన్ని సాకుగా చూపించి టీసీ కోసం వెళ్లిన పిల్లల తల్లిదండ్రులకు కనీసం గౌరవం కూడా ఇవ్వకుండా అప్పటి వరకు సార్.. మేడం అని సంబోధించిన వారు సైతం కోపంతో ఊగిపోతున్నారు. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ అడగటమే మేం చేసిన నేరమా? వేరే స్కూల్లో జాయిన్ చేసుకునే హక్కు మాకు లేదా ? సీబీఎస్‌సీకి మార్చుకోకూడదా? మేం ఇల్లు మారాం.. మాకు దగ్గర్లో ఉన్న స్కూల్లో జాయిన్ చేసుకుంటాం.. ఇలా ఏం చెప్పినా ఆలకించడం లేదని కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లో నివాసం ఉండు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

టీసీ అడిగితే ఇవ్వాల్సిందే

పాఠశాల ప్రారంభానికి ముందే ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఇలా ఏ స్కూల్ అయినా సరే టీసీ అడిగితే ఇవ్వాల్సిందే. పిల్లల తల్లిదండ్రులు టీసీ అడుగుతున్నారంటే సదరు పాఠశాల నిర్వాహకులు సకాలంలో ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ ఇవ్వాలి. హౌస్ షిఫ్టింగ్, ఆఫీస్ ఛేంజ్ వల్ల కూడా పిల్లలను వారికి అనుకూలంగా ఉన్న చోట చేర్పించుకుంటారు. గతంలో అంగీకార పత్రాలు ఇచ్చినా పిల్లల తల్లిదండ్రుల పరిస్థితిని కూడా అర్థం చేసుకొని వారిని ఇబ్బందులకు గురిచేయరాదు. స్టేట్ సిలబస్ అయితే ఎంఈవో, డీఈవో దృష్టికి తీసుకెళ్ల వచ్చు. సీబీఎస్‌సీ, ఐసీఎస్‌సీ ఇతరత్రా సిలబస్ పాఠశాలలకు చెందిన వారు సంబంధిత శాఖల అధికారులకు ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం పొంద వచ్చు.

– కిషన్, ఎంఈవో, కూకట్‌పల్లి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కృష్ణ



జి.కృష్ణ

హైదర్‌నగర్, మే 26(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీపీఐ జిల్లా 4వ మహాసభలు ఈసీఐఎల్‌లోని బంజార ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సభలో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జి.కృష్ణ ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సత్యం, సాయిలుగౌడ్, వీఎస్ బోస్, ఉమామహేష్‌కు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని, కూకట్‌పల్లి నియోజవర్గంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులకు రేషన్‌కార్డులు, దివ్యాంగులకు పింఛన్లు తదితర సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

నేడు రామ్‌నరేష్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్‌కు శంకుస్థాపన

హైదర్‌నగర్, మే 26(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రామ్‌నరేష్ నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులకు మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. పైపులైను పనులను రూ.35లక్షల వ్యయంతో రామ్‌నరేష్‌నగర్ రోడ్ నెంబర్ 12లో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా హాజరై పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

తులం బంగారం ఏమైంది? : ఎమ్మెల్యే కృష్ణారావు



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఆడపడుచుల వివాహానికి ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డలను ఆదుకునేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఎంతో మందికి ఆసరాగా నిలిచిందన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలనతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళా వ్యతిరేకి రేవంత్ అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోతీనగర్ అభివృద్ధికి కృషి చేస్తా

అల్లాపూర్, మే 26 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు డా. ఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కృష్ణారావును కలిశారు. మూసాపేట డివిజన్‌లోని మోతీనగర్ హౌజింగ్ సొసైటీలో ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యేను తాము కలిసినట్టు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మోతీనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన ఏఎంసీ చైర్‌పర్సన్



మంత్రి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఏఎంసీ చైర్ పర్సన్ పుష్పారెడ్డి

ఫతేనగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్‌లోని కూరగాయల మార్కెట్ కోసం బాలానగర్ మండల పరిధిలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈ మేరకు సోమవారం సెక్రటేరియట్‌లోని ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను ఏఎంసీ చైర్ పర్సన్ మంత్రికి వివరించారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రకాశ్‌ముదిరాజ్, డైరెక్టర్లు సుధాకర్‌రెడ్డి, ఇజాజ్, రాము, నర్సింహయాదవ్, ఫణికుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ నరేశ్‌రెడ్డి

బాలానగర్, మే26 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బక్రీద్ పండుగను జరుపుకోవాలని బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి ముస్లిం సోదరులకు సూచించారు. బక్రీద్ సందర్భంగా బాలానగర్ ఏసీపీ కార్యాలయ సమావేశ మందిరంలో బాలానగర్, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదన్నారు. ఈకార్యక్రమంలో బాలానగర్ సీఐలు నర్సింహరాజు, శ్రీనివాస్, నర్సింహ, డీఐ కనకయ్య, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్

కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

కేపీహెచ్‌బీకాలనీ, మే 26 (ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడ బిడ్డలకు పెళ్లి ఖర్చులకు అండగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు గుర్తు చేశారు. ఈ మేరకు లబ్ధిదారులకు మంజూరు అయిన చెక్కులను సోమవారం కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని, అక్కడ ఇబ్బది ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

అల్లాపూర్: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ప్రకటించిన తులం బంగారం ఏమైందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూకట్‌పల్లి మండల కార్యాలయంలో లబ్ధిదారులకు సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల వివాహం కోసం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఆడపడుచుల వివాహాలకు వెంటనే రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అల్లాపూర్ మహిళలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఏఐ టెక్నాలజీతో క్షయ నిర్ధారణ పరీక్షలు

- మూసాపేట వైద్యాధికారి డా. మౌనిక



మాట్లాడుతున్న మూసాపేట వైద్యాధికారి డా. మౌనిక

కూకట్‌పల్లి, మే 26 (ఆంధ్రజ్యోతి): ఏఐ టెక్నాలజీతో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు మూసాపేట వైద్యాధికారి డా. మౌనిక తెలిపారు. సోమవారం మూసాపేట పీహెచ్‌సీలో 120 మందికి ఏఐ సాంకేతికతతో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి సూపర్‌వైజర్ మోహన్‌తో కలిసి వారు మాట్లాడారు. వైద్యపరీక్షలు చేసిన వారిలో 13 మంది అనుమానితులను గుర్తించామని, వారికి తెమడ పరీక్ష నిర్వహించిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రభుత్వమే ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులను కూడా అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ ప్రజావాణికి 21 ఫిర్యాదులు



ప్రజావాణిలో ఫిర్యాదులు పరిష్కరించాలని ఫోన్లో ఆదేశాలు ఇస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, మే 26(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ఆదేశించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 21 ఫిర్యాదులు అందాయి. టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, ట్యాక్స్, యూబీడీ, ఎలక్ట్రికల్, శానిటేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులు పరిష్కరించాలని జడ్సీ ఆదేశించారు.

ఏసీపీని కలిసిన మాజీ కార్పొరేటర్



బాలానగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన పింగళి నరేశ్‌రెడ్డిని సోమవారం మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్పొరేటర్ వెంట మైనారిటీ నాయకుడు నసీర్, నాయకులు లచ్చాగౌడ్, రవీందర్ ఉన్నారు.

-బాలానగర్, మే 26 (ఆంధ్రజ్యోతి)

రోడ్డుపై ఆయిల్ లీక్.. జారిపడిన వాహనదారులు



రోడ్డుపై ఆయిల్ పడ్డ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

హైదర్‌నగర్, మే 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జాతీయ రహదారిపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఓ గుర్తుతెలియని వాహనం నుంచి ఆయిల్ లీకైంది. ఆయిల్‌ను గమనించకుండా వెళ్లిన వాహనదారులు రోడ్డుపై జారిపడ్డారు. దీంతో జేఎన్‌టీయూ వద్ద కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జానయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. ఆయిల్‌పడ్డ ప్రాంతంలో వాహనదారులు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ పోలీసులు ఇసుక తెప్పించి చల్లించడంతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేయించారు.

'వాయిదాల పద్ధతిలో ఇళ్లు కేటాయించాలి'

- అధికారులకు రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞప్తి

కేపీహెచ్‌బీకాలనీ, మే 26(ఆంధ్రజ్యోతి): హౌసింగ్ బోర్డు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తుందని కోప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు యు.శివప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పేదలకు సొంత ఇల్లు, జాగా ఇచ్చేందుకు ఏర్పడ్డ సంస్థ ఇప్పుడు డబ్బు సమకూర్చుకునేందుకు యత్నిస్తుందని, పద్ధతి మార్చుకొని సామాన్యులకు న్యాయం జరిగేలా చూడాలని సోమవారం చీఫ్ సెక్రటరీతో పాటు సంబంధిత శాఖల అధికారులకు రిజిస్టర్ పోస్టు ద్వారా తెలియజేశారు. ఇప్పటికే నిర్మించిన గృహ సముదాయాలు, మిగిలిపోయిన స్థలాలను సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తూ సంస్థ ఆరంభంలో ఇచ్చినట్లు ఇప్పుడు కూడా వాయిదాల పద్ధతిలో కట్టుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బహిరంగ వేలం ద్వారా సామాన్యులకు న్యాయం జరగదన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పేదలకు సొంత ఇంటి కలను నిజం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.



విగ్రహ ఏర్పాటుకు విరాళాన్ని అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

విగ్రహ ఏర్పాటుకు లక్ష విరాళం

రాయదుర్గం, మే 26 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ మధురానగర్‌లోని అభయాంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా రూ.లక్ష విరాళాన్ని సోమవారం ఆలయ అర్చకుడు కృష్ణమూర్తికి అందజేశాడు. ఈ కార్యక్రమంలో కిషోర్, అవినాష్, వినయ్, సంగమేశ్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగండ్లలో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్ల నిర్మాణం

● కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, మే 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నల్లగుండ్లలో సోమవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.40లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వర్షాకాలంలోగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో అధికారులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్‌నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

నాలా పూడికతీత పనులు త్వరగా పూర్తి చేయాలి

● హైదర్‌నగర్ కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ నాలాల్లోని పూడికతీత పనులు వర్షాకాలంలోగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని పీజేఆర్‌నగర్ నుంచి గురుగోవింద్‌సింగ్ కాలనీ వరకు ఉన్న ఓపెన్ నాలా పూడికతీత పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూడికతీత పనులు వేగంగా పూర్తి చేస్తే వర్షాకాలంలో వచ్చే వరదనీరు సజావుగా దిగువకు వెళ్లిపోతుందని అన్నారు. లోతట్టు ప్రాంతాల వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలపై జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. మాన్‌సూన్, ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ముజీబ్, రాజుగౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జీహెచ్ఎంసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న రామోజు శివకుమార్

శివకుమార్‌కు యంగ్‌లీడర్ అవార్డు

హైదర్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లికి చెందిన రామోజు శివకుమార్ విశ్వకర్మ యంగ్‌లీడర్ అవార్డు అందుకున్నారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో ఏసీపీ క్రైమ్ కుమ్మరపల్లి కిరణ్‌కుమార్, గరు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు శ్రీనివాస్, తెలంగాణ తల్లిరూపశిల్పి బీవీఆర్‌చారి శివకుమార్‌కు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అవార్డు అందజేసిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

శాంతియుతంగా బక్రీద్ జరుపుకోవాలి : ఏసీపీ

అల్లాపూర్, మే 26 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగను శాంతియుతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి ముస్లింలను కోరారు. అల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ముస్లిం, హిందూ సోదరులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాశాంతి విఘాతం కలగకుండా బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ సీఐ వెంకట్‌రెడ్డి, స్థానిక ముస్లిం, హిందూ ప్రతినిధులు షరీఫ్, ముక్రం, లింగాల ఐలయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు కింద పడి వ్యక్తి మృతి

రాయదుర్గం, మే 26 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగింది. ఎస్సై రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. బర్కత్‌పురా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాయదుర్గంలోని బయోడైవర్సిటీ సర్కిల్ వద్దకు రాగానే.. ఓ వ్యక్తి పరుగెత్తుకుంటూ బస్సు ఎక్కే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బస్సు వెనుక చక్రాల కింద పడిపోగా.. ఆ వ్యక్తి తలకు తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బస్ కండక్టర్ ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి శిథిలాలు పడి వ్యక్తి కాలుకు గాయం

ఫతేనగర్, మే 26(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఆనుకుని శిథిలావస్థలో ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై నుంచి వస్తున్న ఇద్దరు వ్యక్తులపై శిథిలాలు కూలాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తి కుడికాలు పాదం నుజ్జు నుజ్జు కాగా మరో వ్యకి భుజానికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సనత్‌నగర్ పోలీసులకు సమాచారం అందించి, 108లో బాధితుడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి బీహార్ నుంచి వచ్చి ఫతేనగర్‌లో నివాసముంటున్న రవిశంకర్(33)గా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం రవిశంకర్‌కు గాంధీ ఆస్పత్రితో చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని బాలానగర్ ఏసీపీ పింగళి నరేశ్‌రెడ్డి, సనత్‌నగర్ సీఐ శ్రీనివాస్, ఫతేనగర్ డివిజన్ ఏఈ రాధాకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ తదితరులు సందర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ ఆరోపించారు.

ఖాళీ స్థలాలు..

దోమలకు ఆవాసాలు

● ఇళ్ల మధ్య అపరిశుభ్రత ● పట్టించుకోని జీహెచ్ఎంసీ

● అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు

గచ్చిబౌలి, మే 26 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జంటసర్కిళ్ల పరిధిలోని జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో మురుగునీరు, చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఫలితంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. స్థల యజమానుల నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఖాళీ స్థలంలో పెరిగిన ముళ్ల చెట్లు, నిలిచిన మురుగునీరు

అపరిశుభ్రతకు నిలయాలుగా..

జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలకు దోమలకు నిలయాలుగా మారాయి. శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లలోని తారానగర్, ఆదర్శనగర్, మియాపూర్, మైత్రినగర్, నల్లగండ్ల హండ్రెడ్ సెంటర్ లోని ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం, మురుగునీరు పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయి. తారానగర్ దుకాణ సముదాయాల మధ్యన సుమారు 200 గజాల ఖాళీ స్థలం ఉంది. ఈ స్థలం పూర్తిగా డంప్ యార్డును తలపిస్తోంది. ఈ విషయంపై పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మరో వారం రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతుంది. మురుగునీరుకు తోడు వర్షపు నీరు నిలిచి దోమలు ఇంకా వ్యాప్తి చెందే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా ఖాళీస్థల యజమానులకు నోటీసులు జారీ చేసి ఆ స్థలాలను శుభ్రంగా ఉంచుకునేలా చూడాలని చుట్టు పక్కల ప్రజలు కోరుతున్నారు.

తారానగర్ దుకాణాసముదాయంలోని ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్తాచెదారం



ఫిర్యాదు చేసినా స్పందన లేదు

ఖాళీ స్థలాలు డంపు యార్డులుగా మారాయి. స్థల యజమానులు స్థానికంగా ఉండరు. దీంతో కొందరు చెత్తను ఆ స్థలంలో పారబోస్తున్నారు. దీనికితోడు బాటసారులు మూత్రవిసర్జన చేస్తున్నారు. దీనివల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన వారి నుంచి ఎలాంటి స్పందన ఉండదు. తక్షణమే అధికారులు స్పందించి ఖాళీ స్థలాలు శుభ్రం చేయాలి.

- తాడిబోయిన రామస్వామి, మాజీ కౌన్సిలర్, లింగంపల్లి

చర్యలు తీసుకుంటాం

ఖాళీ స్థలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం నిషేధం. ఎవరైనా బయట చెత్త వేస్తే వారిపై జరిమానా విధిస్తాం. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం వారిపై తగు చర్యలు తీసుకుంటాం.

- మోహన్‌రెడ్డి, ఉపకమిషనర్, చందానగర్



చందానగర్: ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ మోహన్‌రెడ్డి



గచ్చిబౌలి: ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి

ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

చందానగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్-21 ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి ఏడు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల గైర్హాజరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులందరూ ప్రజావాణిలో పాల్గొనేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ నాగిరెడ్డి, డీఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దరఖాస్తుల జాప్యంలో జాప్యం వద్దని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి వెంకటరమణ, పారిశుధ్య అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తులం బంగారం ఏమైంది? : ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఆడపడుచుల వివాహానికి ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డలను ఆదుకునేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఎంతో మందికి ఆసరాగా నిలిచిందన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలనతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళా వ్యతిరేకి రేవంత్ అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మోతీనగర్ అభివృద్ధికి కృషి చేస్తా

అల్లాపూర్, మే 26 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు డా. ఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కృష్ణారావును కలిశారు. మూసాపేట డివిజన్‌లోని మోతీనగర్ హౌజింగ్ సొసైటీలో ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యేను తాము కలిసినట్టు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మోతీనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ టెక్నాలజీతో క్షయ నిర్ధారణ పరీక్షలు

● మూసాపేట వైద్యాధికారి డా. మౌనిక

కూకట్‌పల్లి, మే 26 (ఆంధ్రజ్యోతి): ఏఐ టెక్నాలజీతో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు మూసాపేట వైద్యాధికారి డా. మౌనిక తెలిపారు. సోమవారం మూసాపేట పీహెచ్‌సీలో 120 మందికి ఏఐ సాంకేతికతతో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి సూపర్‌వైజర్ మోహన్‌తో కలిసి వారు మాట్లాడారు. వైద్యపరీక్షలు చేసిన వారిలో 13 మంది అనుమానితులను గుర్తించామని, వారికి తెమడ పరీక్ష నిర్వహించిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రభుత్వమే ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులను కూడా అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మూసాపేట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మూసాపేట వైద్యాధికారి డా. మౌనిక

విద్యుత్ సమస్యల్లేకుండా చూడాలి

ఖేల్‌కాలనీ, మే 26 (ఆంధ్రజ్యోతి): వర్షకాలంలో విద్యుత్ సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, ఎంఐజీలో అప్రకటిత విద్యుత్ కోతలు, లో వోల్టేజీ, హై వోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వర్షకాలానికి ముందే విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను కట్ చేయాలని, ట్రాన్స్‌ఫార్మలకు మరమ్మతులు చేయాలని విద్యుత్ అధికారులను ఆమె కోరారు.



జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

బక్రీద్‌కు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

గచ్చిబౌలి, మే 26 (ఆంధ్రజ్యోతి): రానున్న బక్రీద్‌ను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అధికారులను కోరారు. ఈ మేరకు మైనారిటీ నాయకులతో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడేకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా బక్రీద్ పండుగకు మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని జడ్సీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రార్థనా మందిరాల వద్ద వీధి దీపాలు, రోడ్ల శుభ్రం చేయడం, పారిశుధ్య పనులు నిత్యం జరిగేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



రోడ్డుపై ఆయిల్ పడ్డ ప్రాంతంలో బారికేడ్లను ఏర్పాటు చేసిన పోలీసులు

రోడ్డుపై ఆయిల్‌లీక్.. జారిపడిన వాహనదారులు

● బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

హైదర్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జాతీయ రహదారిపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఓ గుర్తు తెలియని వాహనం నుంచి ఆయిల్ లీకైంది. ఆయిల్‌ను గమనించకుండా వెళ్లిన వాహనదారులు రోడ్డుపై జారిపడ్డారు. దీంతో జేఎన్‌టీయూ వద్ద కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జానయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. ఆయిల్‌పడ్డ ప్రాంతంలో వాహనదారులు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ పోలీసులు ఇసుక తెప్పించి చల్లించడంతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేయించారు.



చందానగర్ సర్కిల్ కార్యాలయం సమీపంలోని రోడ్డుపై నిలిచిన వర్షం నీరు



వర్షంలోనే వెళ్తున్న వాహనాలు

శేరిలింగంపల్లిలో భారీ వర్షం

● జలమయమైన రహదారులు ● పలుచోట్ల ట్రాఫిక్‌జామ్

రాయదుర్గం, చందానగర్ మే 26 (ఆంధ్రజ్యోతి): ఉపరితల ద్రోణి కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఓ వైపు వర్షం.. మరోవైపు ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి, చందానగర్ ప్రాంతాల్లోని రహదారులన్ని జలమయమయ్యాయి. చందానగర్ సర్కిల్ కార్యాలయం వద్ద గల మంజీర రోడ్డుపై వర్షం నిలిచింది. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇంటికెళ్లే సమయం కావడంతో గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, కొండాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అప్రమత్తమైన మాన్‌సూన్ టీం రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించారు.



రాయదుర్గంలో స్తంభించిన ట్రాఫిక్

నేడు డ్రైనేజీ పైపులైన్‌కు శంకుస్థాపన

హైదర్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రామ్‌నరేష్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులకు కార్పొరేటర్ శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

వీఎన్ఆర్ వీజేఐఈటీ, డాక్టర్ ఫిక్సిట్ మధ్య ఒప్పందం


ఒప్పంద పత్రంపై సంతకాలు చేస్తున్న ఇరు సంస్థల ప్రతినిధులు

నిజాంపేట్, మే 26 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని వీఎన్ఆర్ వీజేఐఈటీ, డాక్టర్ ఫిక్సిట్ ఇనిస్టిట్యూట్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై వీఎన్ఆర్ వీజేఐఈటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీడీ నాయుడు, ఫిక్సిట్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్ మోహల్ కిరీట్ పారిక్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా వీఎన్ఆర్ వీజేఐఈటీ స్ట్రక్చరల్ రిహాబి రిలేషన్, ప్రొడక్షన్ కోసం ఒక శిక్షణ అనుభవ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని మోహల్ కిరీట్ పారిక్ తెలిపారు. అనంతరం వీఎన్ఆర్ వీజేఐఈటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీడీ నాయుడు మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు కొత్త విషయాలను అధ్యాయనం చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ బ్రాంచ్ అధిపతి డాక్టర్ రాముజీ, ఫిక్సిట్ ఇనిస్టిట్యూట్ శిక్షణాధిపతి తీర్థ ప్రతీమ్ బెనర్జి, మిస్టర్ గౌతమ్ సూర్, ప్రాంతీయ శిక్షణామేనేజర్ నేమా, పి.సంశెట్టి తదితరులు పాల్గొన్నారు.


కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఆశా జ్యోతి సభ్యులు రమణి, గంగాధర్, రమా, నవ్య, రాధిక

జెడ్పీహెచ్ఎస్‌లో తాగునీటి సదుపాయం కల్పించండి

● కమిషనర్‌కు హన్మంత్‌రెడ్డి సూచన

నిజాంపేట్, మే 26(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌లోని జిల్లా పరిష్యత్తు పాఠశాల(జెడ్పీహెచ్ఎస్)లో తాగునీటి సదుపాయం కల్పించాలని, తరగతి గదిలో కిటికీలకు దోమల నెట్‌లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం కొలన్ హన్మంత్‌రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు ఆశా జ్యోతి సభ్యులు రమణి, గంగాధర్, రమా, నవ్య, రాధిక కలిసి పరిస్థితిని వివరించారు. ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి పిల్లల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సదుపాయాలు కల్పించాలని సూచించారు.


జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియకు వినతి పత్రం ఇస్తున్న సతీష్ తదితరులు

19 ఎకరాల భూమికి సంబంధించి అధికారుల పాత్రపై విచారణ జరిపించాలి

దుండిగల్, మే 26(ఆంధ్రజ్యోతి): దుండిగల్ గ్రామంలో సర్ప్లస్ సీలింగ్ దాదాపు 19 ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని, అందులో అప్పుడున్న తహసీల్దార్లు, ఆర్డీఓ, కలెక్టర్‌ల పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ కోరారు. ఈ మేరకు మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో రెవెన్యూ అధికారిని సతీష్ ఆధ్వర్యంలో స్థానికులు కలిసి ఫిర్యాదు చేశారు. దుండిగల్ గ్రామం సర్వే నెంబరు 322, 323, 324, 325, 326, 327, 359, 360, 361, 363, 423, 424, 425, 426లలో ప్రభుత్వానికి చెందిన సర్ప్లస్ సీలింగ్ భూమి నుంచి దాదాపు 19ఎకరాలను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు. ఈ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజావసరాలకు ఉపయోగించాలని జిల్లా ఆర్డీఏ హరిప్రియకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో అమలేశ్వరి, శ్రీనివాస్, వినోద్, ఎల్లస్వామి, మాధవరావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కత్వ చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా చర్యలు తీసుకోండి


జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆంజనేయులు

దుండిగల్, మే 26 (ఆంధ్రజ్యోతి): మల్లంపేట గ్రామంలో ఉన్న కత్వ చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు బీజేపీ నాయకుడు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారికి మత్స్యకారులతో కలిసి ఆంజనేయులు ముదిరాజ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కొద్ది కాలంగా రెడ్డి ల్యాబ్స్ వారు, లక్ష్మీ శ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్ వెంచర్ వారు, లహరి గ్రీన్ పార్కు వంటి పలు కాలనీల నుంచి వస్తున్న డ్రైనేజీ మురుగు నీరు మల్లంపేటలోని కత్వ చెరువుకు మళ్లిస్తున్నారని తెలిపారు. దీనివల్ల చెరువులో ఉన్న చేపలు మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి, డ్రైనేజీ నీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి


నిజాంపేట్ కార్పొరేషన్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న అన్ని బెల్ట్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణిలో ఎక్సైజ్ శాఖాధికారికి ఫిర్యాదు చేస్తున్న రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు రామచంద్రనాయక్

- నిజాంపేట్, మే 26(ఆంధ్రజ్యోతి)

రోడ్డుపై ఆయిల్ లీక్.. జారిపడిన వాహనదారులు



రోడ్డుపై ఆయిల్ పడ్డ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

హైదర్‌నగర్, మే 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జాతీయ రహదారిపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఓ గుర్తుతెలియని వాహనం నుంచి ఆయిల్ లీకైంది. ఆయిల్‌ను గమనించకుండా వెళ్లిన వాహనదారులు రోడ్డుపై జారిపడ్డారు. దీంతో జేఎన్‌టీయూ వద్ద కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జానయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. ఆయిల్ పడ్డ ప్రాంతంలో వాహనదారులు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ పోలీసులు ఇసుక తెప్పించి చల్లించడంతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేయించారు.

రోడ్లపై మురుగు పరుగు

● వాహనదారులు, పాదచారుల అవస్థలు ● దుర్గంధం భరించలేకపోతున్న స్థానికులు


శివాలయం సమీపంలో సీసీరోడ్డుపై పారుతున్న మురుగు నీరు


ఇండియన్ పెట్రోల్ బంక్ వీధిలో రహదారిపై మురుగు



అయోధ్యనగర్‌లో రహదారిపై పారుతున్న మురుగు నీరు

పేట్‌బషీరాబాద్, మే 26(ఆంధ్రజ్యోతి): మురుగు నీటి సమస్యతో జీడిమెట్ల డివిజన్‌లోని ఆయా ప్రాంతాల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా కాలనీలు, బస్తీలు ఏర్పాటు కావడంతో అప్పటి జనాభాకు అనుగుణంగా వేసిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ల సామర్థ్యం ఇప్పటి జనాభాకు అనుగుణంగా సరిపోక పోవడంతో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మురుగు రోడ్లపై పారుతోంది. దీంతో రోగాల బారిన పడుతున్నామని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. అయోధ్యనగర్ సమీపంలోని శివాలయం వద్ద డ్రైనేజీ పొంగి అయోధ్యనగర్, కుత్బుల్లాపూర్ గ్రామ చౌరస్తా సమీపంలోని చర్చి వద్ద వెన్నెల గడ్డ అపోలో ఫార్మసీ వద్ద గల మ్యాన్‌హోల్ నుంచి, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలోని ఇండియన్ పెట్రోల్ బంక్ పక్క వీధిలో ప్రధాన రహదారులపై పారుతోంది. దీంతో ఆ దారిగుండా ప్రయాణం సాగించే వాహనదారులు, పాదచారులకు తిప్పలు తప్పడం లేదు. వర్షం పడితే మురుగు నీరు, వర్షపు నీరు రహదారులపైకి చేరి చెరువులను తలపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీడిమెట్ల డివిజన్‌లోని బస్తీల్లో, కాలనీల్లో డ్రైనేజీలు, మ్యాన్‌హోళ్లు పొంగుతున్న ప్రాంతాలను గుర్తించి నూతన పైప్‌లైన్ వేయాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.

50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువుల పంపిణీ

● మండల వ్యవసాయ అధికారి యాదగిరి

దుండిగల్, మే 26 (ఆంధ్రజ్యోతి): బౌరంపేట, దుండిగల్ రెండు సొసైటీల్లో పాస్ పుస్తకాలు ఉన్న రైతులు 50శాతం సబ్సిడీ పైన పచ్చి రొట్టె ఎరువుల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని దుండిగల్ మండల వ్యవసాయ అధికారి యాదగిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 50 శాతం సబ్సిడీ పైన జనుం, జీలుగా విత్తనాలు ఈ రెండు సొసైటీల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

1.40 కేజీల జనుం బస్తా రూ. 5,020 కాగా, రైతుకు రూ. 2 వేల 510కే లభిస్తుంది. 2.30 కేజీల జీలుగు బస్తా రూ. 4,270 ఉండగా రైతుకు రూ. 2,137.50లకు లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు పై విత్తనాలు పొందడానికి తమ వద్ద ఉన్న పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబరుతో తమ పరిధిలో ఉన్న సొసైటీల వద్దకు రావాలని మండల వ్యవసాయ అధికారి యాదగిరి సూచించారు.

ప్రజావాణిలో 13 ఫిర్యాదులు


ప్రజావాణిలో డీసీకి వినతిపత్రాలు అందజేయడానికి వచ్చిన పలు కాలనీల ప్రజలు


డీజీఎం, మేనేజర్లతో మాట్లాడుతున్న జీఎం అశోక్

గాజులరామారం, మే 26 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లల్లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో పలు సమస్యలపై డీసీలకు 13 ఫిర్యాదులు అందాయి. గాజులరామారం సర్కిల్ డీసీ మల్లారెడ్డికి ఇంజనీరింగ్, విద్యుత్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్‌లో నెలకొన్న ఒక్కో సమస్యలపై పలువురు వినతి పత్రాలను అందజేశారు. కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహారెడ్డికి టౌన్‌ప్లానింగ్ సమస్యలపై నాలుగు ఫిర్యాదులు, రెవెన్యూ రెండు, ఇంజనీరింగ్ రెండు, యూబీడీ ఒక ఫిర్యాదులు అందాయి.

సమస్యల పరిష్కారాని కృషి: జలమండలి జీఎం అశోక్

పేట్‌బషీరాబాద్, మే 26 (ఆంధ్రజ్యోతి): సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారని కుత్బుల్లాపూర్ జలమండలి జీఎం అశోక్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీలోని జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలోని ప్రజలు ఐదు ఫిర్యాదులను అందజేశారు. సూరారంలో మురుగు నీటి, మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేయాలని, చింతల్‌లో తాగునీరు రావడం లేదని, నూతనంగా మురుగు నీటి పైప్‌లైన్ వేయాలని, ప్రజలు జీఎంకు వినతిపత్రాలను అందజేశారు. స్పందించిన జీఎం, డీజీఎం, మేనేజర్లకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేటర్ సత్యనారాయణపై కేసు నమోదు


కార్పొరేటర్ సత్యనారాయణ

జీడిమెట్ల, మే 26(ఆంధ్రజ్యోతి): ఇంటి కొనుగోలు విషయంలో తలదూర్చి ఓ వ్యక్తిని బెదిరించి, బండబూతులు తిట్టిన బీఆర్ఎస్ సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంజయ్‌గాంధీనగర్ ప్రాంతంలోని మార్కెండేయనగర్‌కు చెందిన అంబదాస్ తన ఇంటిని అమ్మకానికి పెట్టాడు. అదే ప్రాంతానికి చెందిన అంజన్‌గౌడ్ ఆ ఇంటిని రూ.85లక్షలకు కొనుగోలు చేయడానికి అగ్రిమెంట్ చేసుకుని రూ.5లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చాడు. డబ్బులు ఇవ్వడంలో అంజన్‌గౌడ్ ఆలస్యం చేస్తుండటంతో అంబదాస్ అంజన్‌గౌడ్‌పై ఒత్తిడి తీసుకువచ్చాడు. అంజన్‌గౌడ్ లాయర్ ద్వారా డబ్బులు చెల్లించేందుకు మరికొంత సమయం కావాలని నోటీస్ పంపించాడు. దీంతో అంబదాస్ తన ఇంటిని వేరేవారికి అమ్మటానికి ప్రయత్నించడంతో అంజన్‌గౌడ్ అడుకున్నాడు. ఈ పంచాయితీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ వద్దకు రావడంతో అంజన్‌గౌడ్‌ను కార్పొరేటర్ బండబూతులు తిట్టాడు. తీవ్ర మనస్తాపానికి గురైన అంజన్‌గౌడ్ 'తాను చనిపోతున్నానని, కార్పొరేటర్ తన చావుకు కారణమని సెల్ఫీ వీడియో తీసుకుని సోషల్ మీడియాలో పెట్టాడు. జీడిమెట్ల పోలీసులు అంజన్‌గౌడ్‌ను ఫోన్ సిగ్నల్ ద్వారా గుర్తించి అతని వద్ద నుంచి ఫిర్యాదు తీసుకున్నారు. మంత్రి సత్యనారాయణపై కోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేశారు. అదేవిధంగా అంబదాస్ ఇంటిపై దాడి చేసిన అంజన్‌గౌడ్‌పై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాలు జరిగినా పట్టదా?


ప్రమాదాలు జరుగుతున్న మూలమలుపు

గాజులరామారం, మే 26 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్, ద్వారకానగర్ ప్రధాన రహదారి మూలమలుపు ప్రమాదకరంగా మారింది. గతంలో ఓ లారీ డ్రైవర్ లారీని యూటర్న్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తాకి, స్తంభం విరిగి పోయింది. ఇటీవల ఎదురెదుగా వచ్చిన ద్విచక్ర వాహనదారులు ఈ మూల మలుపు వద్ద ఢీకొని ఇరువురుకి గాయాలై ఆస్పత్రి పాలయ్యారు. ఇలా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని శ్రీరామ్‌నగర్ వాసులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వాహనదారుల వేగాన్ని నియంత్రించేందుకు రోడ్డుపై స్పీడ్ బేకర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో బాలుడి మృతి


ఆరుష్ రాథోడ్ (ఫైల్)


పేట్‌బషీరాబాద్, మే 26(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై బాలుడు మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ ధర్వేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకకు చెందిన రామ్ ఉత్తమ్ రాథోడ్, శిల్ప దంపతులు. వీరు 10 సంవత్సరాలు క్రితం వలసొచ్చి నగరశివారులోని దూలపల్లి వీకర్‌సెక్షన్ కాలనీలో నివాసం ఉంటూ రాథోడ్ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ నెల 25న వీకర్‌సెక్షన్ కాలనీలో చింతల అశోక్ కుమారుడి పెళ్లికి సంబంధించిన ఫంక్షన్ కోసం పందిరిని ఐరన్‌రాడ్స్‌తో వేశారు. ఫంక్షన్ జరుగుతున్న ఇంటి పక్కనే ఉంటున్న రాథోడ్ కుమారుడు ఆరుష్ రాథోడ్(9) సాయంత్రం తన స్నేహితులతో కలిసి ఆడుకుంటూ ఫంక్షన్ కోసం వేసిన పందిరి ఐరన్‌రాడ్స్ పట్టుకోగా విద్యాదాఘాతానికి గురై కిందపడిపోయాడు. గమనించిన కుంటుంబసభ్యులు మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలల్లో టీసీ అడిగితే లొల్లి..!

● అంగీకార పత్రం చూపించి ఎదురు ప్రశ్నలు
● పిల్లల తల్లిదండ్రులపై నిర్వాహకుల కస్సు బుస్సు

> శ్రీలేఖ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన భర్త వెంకటేశ్వరరావుతో కలిసి సర్దార్‌పటేల్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. తనకు వర్క్‌ఫ్రం హోమ్ కావడంతో గత రెండేళ్లుగా తన కుమార్తెను ఇంటికి సమీపంలో స్టేట్ సిలబస్ ఉన్న స్కూల్లో జాయిన్ చేశారు. ఇప్పుడు వారానికి మూడురోజులు ఆఫీస్‌కు రావాల్సి ఉంటుందని సమాచారం ఇచ్చారు. టీసీ ఇస్తే ట్రాన్స్‌పోర్ట్ ఉన్న స్కూల్లో జాయిన్ చేస్తామని చెబుతున్నా ఇప్పుడు అడిగితే ఎలా? అని స్కూల్ నిర్వాహకులు ఎదురు ప్రశ్నిస్తున్నారు.

> అభిరామ్, ఆరాధ్య ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. కేపీహెచ్‌బీలో నివాసం ఉంటూ సమీపంలోని ఓ కార్పొరేట్ స్కూల్లో కూతుర్ని జాయిన్ చేశారు. ఇప్పుడు నాలుగో తరగతి చదవాల్సి ఉంది. ఈ సారి వారు సీబీఎస్‌సీ సిలబస్ స్కూల్లో జాయిన్ చేద్దామంటే టీసీ ఇచ్చేందుకు సదరు పాఠశాల నిర్వాహకులు సుముఖంగా లేరు. దీంతో కుటుంబం ఏం చేయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతుంది.



కేపీహెచ్‌బీకాలనీ, మే 26 (ఆంధ్రజ్యోతి): పైన పేర్కొన్న రెండు కుటుంబాలే కాదు.. ఎలా వందలాది కుటుంబాలు పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆందోళన చెందుతున్నారు.

అన్ని చోట్లా ఇదే పరిస్థితి

గతంలో తెలిసో తెలియకనో ప్రాథమిక దశలో చిన్నారులను ఇంటికి లేదా ఆఫీస్‌కు సమీపంలో జాయిన్ చేసిన వారు ఎందరో. కానీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, సహోద్యోగుల సూచనలతో స్టేట్ సిలబస్ నుంచి సెంట్రల్ సిలబస్‌కు మార్చేందుకు మొగ్గుచూపుతున్నారు. ఎగువ మధ్యతరగతి వారు అలా ఆలోచిస్తుంటే దిగువ మధ్య తరగతి వారు మాత్రం ఎక్కడ కాస్త ఫీజు తక్కువగా ఉంటే అక్కడ జాయిన్ చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. మధ్యతరగతి వారు మాత్రం ఉన్న దాంట్లో కాస్త పర్వాలేదు అనే దానికి ఓటేస్తున్నారు. ఎవరి స్తోమతకు తగ్గ విధంగా వారు పాఠశాలలను మార్చుకునేందుకు వేట ప్రారంభించారు. ఇదే సమయంలో ఆయా స్కూల్స్ నిర్వాహకుల నుంచి టీసీ ఇచ్చేందుకు పెడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. స్కూల్ మారేందుకు మీరు ఎందుకు ఆలోచిస్తున్నారు అనే కోణంలో అడగకుండా కస్సుబుస్సు లాడటంతో చిన్నారుల తల్లిదండ్రులకు కాస్త చికాకు పుట్టిస్తుందని చెప్పవచ్చు. చాలా వరకు జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే మీరు ఇదే స్కూల్లో 2025-26కు కంటిన్యూ చేస్తారా లేదా అని పిల్లల తల్లిదండ్రుల నుంచి ఓ అంగీకార పత్రాలు తీసుకున్నారు. దీన్ని సాకుగా చూపించి టీసీ కోసం వెళ్లిన పిల్లల తల్లిదండ్రులకు కనీసం గౌరవం కూడా ఇవ్వకుండా అప్పటి వరకు సార్.. మేడం అని సంబోధించిన వారు సైతం కోపంతో ఊగిపోతున్నారు.

టీసీ అడిగితే ఇవ్వాల్సిందే

పాఠశాల ప్రారంభానికి ముందే ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఇలా ఏ స్కూల్ అయినా సరే టీసీ అడిగితే ఇవ్వాల్సిందే. పిల్లల తల్లిదండ్రులు టీసీ అడుగుతున్నారంటే సదరు పాఠశాల నిర్వాహకులు సకాలంలో ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ ఇవ్వాలి. హౌస్ షిఫ్టింగ్, ఆఫీస్ చేంజ్ వల్ల కూడా పిల్లలను వారికి అనుకూలంగా ఉన్న చోట చేర్పించుకుంటారు. గతంలో అంగీకార పత్రాలు ఇచ్చినా పిల్లల తల్లిదండ్రుల పరిస్థితిని కూడా అర్థం చేసుకొని వారిని ఇబ్బందులకు గురిచేయరాదు. స్టేట్ సిలబస్ అయితే ఎంఈవో, డీఈవో దృష్టికి తీసుకెళ్లవచ్చు. సీబీఎస్‌సీ, ఐసీఎస్‌సీ ఇతరత్రా సిలబస్ పాఠశాలలకు చెందిన వారు సంబంధిత శాఖల అధికారులకు ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చు.

- కిషన్, ఎంఈవో, కూకట్‌పల్లి మండలం

ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ అడగటమే నేరమా?

ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ అడగటమే మేం చేసిన నేరమా? వేరే స్కూల్లో జాయిన్ చేసుకునే హక్కు మాకు లేదా ? సీబీఎస్‌సీకి మార్చుకోకూడదా? మేం ఇల్లు మారాం.. మాకు దగ్గర్లో ఉన్న స్కూల్లో జాయిన్ చేసుకుంటాం.. ఇలా ఏం చెప్పినా ఆలకించడం లేదు.

- శ్రీనివాస్, కేపీహెచ్‌బీ ఆరోఫేజ్

ఆర్టీసీ బస్సుకింద పడి వ్యక్తి మృతి

రాయదుర్గం, మే 26 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఎస్సై రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. బర్కత్‌పురా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాయదుర్గంలోని బయోడైవర్సిటీ సర్కిల్ వద్దకు రాగానే.. ఓ వ్యక్తి పరుగెత్తుకుంటూ బస్సు ఎక్కే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బస్సు వెనుక చక్రాల కింద పడిపోగా.. ఆ వ్యక్తి తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సు కండక్టర్ ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కృష్ణ


జి.కృష్ణ

హైదర్‌నగర్, మే 26(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీపీఐ జిల్లా 4వ మహాసభలు ఈసీఐఎల్‌లోని బంజార ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సభలో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జి.కృష్ణ ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సత్యం, సాయిలుగౌడ్, వీఎస్ బోస్, ఉమామహేష్‌కు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని, కూకట్‌పల్లి నియోజవర్గంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులకు రేషన్‌కార్డులు, దివ్యాంగులకు పింఛన్లు తదితర సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.